సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్‌కు వెళ్లి వ్యక్తి మృతి

అపస్మారక స్థితిలో మరొకరు

సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగుతున్న ఫైర్ సిబ్బంది

ప్రజాశక్తి- పుంగనూరు

సెప్టిక్ ట్యాంక్ నిండిపోవడంతో శుభ్రపరచడం కోసం మదనపల్లి నుంచి కార్మికులను పిలిపించారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రపరిచే సమయంలో ఓ కార్మికుడు ఊపిరాడక ఆదివారం మృతి చెందాడు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పుంగనూరు పట్టణంలోని రాగానేపల్లి రోడ్డు శాంతినగర్ 7వ వీధిలో విశ్రాంతి మిలటరీ ఉద్యోగి యుగంధర్ నాయుడుకు చెందిన ఇళ్లు ఉన్నాయి. వీటికి సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ నిండిపోవడంతో చుట్టుపక్కల గోడలపై ఉన్న ప్రకటనను చూసి సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే కార్మికులను యుగంధర్ నాయుడు సంప్రదించడంతో ఆదివారం మదనపల్లి నుండి హేమంత్ (25), రవి (40) వచ్చారు. మొదట సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయడానికి కిందకు దిగి ఇద్దరు కార్మికులు పనిపూర్తి చేసుకుని పైకి వచ్చారు. అనంతరం డబ్బు తీసుకున్నారు. కానీ ఇంకా బురద పేరుకుపోయి ఉందని, ఇంకొంత డబ్బు ఇస్తే పూర్తిగా శుభ్రం చేస్తామని మళ్లీ ట్యాంకు లోపలకి దిగారు. ఎంత సేపటికీ కార్మికులు పైకి రాకపోవడం, సమాధానం చెప్పకపోవడంతో పైన ఉన్న వారు కార్మికులు ప్రమాదంలో ఉన్నారని గుర్తించి వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. ఫైర్ ఇంజన్ సిబ్బంది సంఘటనా స్థలం చేరుకొని వెంటనే తాళ్ల సహాయంతో ఇద్దరు వ్యక్తులని బయటకు తీసి 108 అంబులెన్స్ ద్వారా పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఇప్పటికే ఒక కార్మిక మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన మదనపల్లి ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు హేమంత్‌కు పెళ్లి కాలేదు, మదనపల్లిలోని చలపతిరావు కాలనీలో తల్లిదండ్రులతో ఉన్నాడు. పుంగనూరు అగ్నిమాపక శాఖ అధికారి సుబ్బరాజు ఆధ్వర్యంలో సిబ్బంది కే.సురేష్ బాబు, వి.కేశవ, పి.ఆనంద సహాయక చర్యల్లో పాల్గొన్నారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెప్టిక్ ట్యాంక్ నుంచి కార్మికులను బయటకు తీసిని ఫైర్ సిబ్బంది, స్థానికులు

చెత్త నుంచి సంపద తయారీ ఏదీ?

- నిరుపయోగంగా చెత్త సేకరణ తొట్లు
- వాడుక లేక ఖాళీగా ఉన్న సంపద కేంద్రం
- ప్రేక్షక పాత్ర వహిస్తున్న అధికారులు

ప్రజాశక్తి- యాదమరి:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర.. స్వచ్ఛ ఆంధ్ర.. కార్యక్రమం మండల పరిధిలోని పంచాయతీ అధికారుల నిర్వహణ పూర్తిస్థాయిలో చేపట్టకపోవడంతో స్వచ్ఛ సంకల్పం లక్ష్యానికి దూరంగా ఉంది. గ్రామ పంచాయతీల్లో ఆదాయం సమకూరాలని ఉన్నత లక్ష్యంతో చెత్త కేంద్రాలు ఏర్పాటు చేస్తే వీటి నిర్వహణ చేపట్టడంలో అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్య కారణంగా చెత్త సేకరణ చేపట్టడంలో లక్ష్యానికి దూరంగా ఉన్నాయి. చెత్త సేకరణ కేంద్రాల వద్ద నీటి వసతి, మరుగుదొడ్డి, కరెంటు రహదారి మార్గం లేని కేంద్రాలు సగానికి పైగా ఉన్నాయి. వీటి నిర్వహణ భారం పంచాయతీల మీద రుద్దడంతో సర్పంచులు ససేమిరా అంటున్నారు. గ్రామ పంచాయతీల్లోని గ్రామాల నుంచి చెత్త సేకరించి వాటి ద్వారా వర్మీ కంపోస్ట్ తయారుచేసి విక్రయించి ఆదాయం సమకూర్చుకోవాలన్న సంకల్పంతో ప్రభుత్వం కోట్లు వెచ్చించి చెత్త నుంచి సంపాద కేంద్రాలను నిర్మించింది. ప్రస్తుతం అవి నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకుంటున్నాయి.

శిథిలావస్థలో చెత్త సేకరణ తొట్లు

పూతలపట్టు నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 105 కేంద్రాలు ఉండగా అందులో సుమారు సగానికి పైగా చెత్త కేంద్రాలు నిర్వహణలేక నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం ఉన్నత ఆశయంతో నిర్మించిన చెత్త నుంచి సంపద కేంద్రాలను పంచాయతీ అధికారులు వాడుకలోకి తీసుకొస్తే ఆదాయం పెరిగేది. యాదమరి మండలంలో 22 కేంద్రాలుంటే అందులో ఒకటి మాత్రమే వాడుకలో ఉంది మిగిలిన 21 కేంద్రాలు నిరుపయోగంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. బంగారుపాళ్యం మండలంలో 35 కేంద్రాలుంటే అందులో 25 కేంద్రాలకు పైగా నిరుపయోగంగా కేవలం 10 కేంద్రాలు అంతంతమాత్రంగా ఉన్నాయి. ఒకటి రెండు చోట్ల మాత్రమే ఎరువులు తయారు చేస్తున్నారు. ఐరాల మండలంలో 17 కేంద్రాల్లో 5 మాత్రమే వాడుకలో ఉన్నాయి. పూతలపట్టులో 17, తవణంపల్లిలో 17 కేంద్రాలు ఉండగా కేవలం ఒకటి రెండు కేంద్రాల్లో మాత్రమే చెత్త సేకరించి ఎరువులు తయారు చేస్తున్నారు. ఈ కేంద్రాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు సకాలంలో జీతాలు చెల్లించకపోవడంతో వాటి నిర్వహణ భారంగా మారింది.


కృష్ణంపల్లి గ్రామపంచాయతీలో నిరుపయోగంగా ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒకప్పుడు గ్రామ పంచాయతీలకు వరంగా ఉండేది. గ్రామాలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులు ఈ ఉపాధి హామీ కింద ఏర్పడేవి అటువంటి పనుల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల పేరుతో పంచాయతీ శివారులో నిర్మించిన కాంక్రీట్ తొట్టెలు భవనాలు. గ్రామంలోని చెత్తను ప్రతిరోజు సేకరించి ఇక్కడ చేర్చి దాని నుంచి సంపద తయారు చేయడమనే ఉద్దేశంతో ఆలోచనతో వాటిని 2014 -19 మధ్యకాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో నిర్మించింది. తడి, పొడి చెత్తలను ఇళ్ల వద్దే విభజించడానికి నాడు నిర్ణయించారు. అందుకు స్వచ్ఛభారత్ పథకం కింద ప్రతి ఇంటికి ఉచితంగా రెండు ప్లాస్టిక్ డస్ట్ బిన్లు పంపిణీ చేశారు కూడా. ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తలను ఈ రెండు చెత్త బుట్టలలో వేసేవారు జనం పంచాయతీకి చెందిన ట్రాక్టర్లు లేదా అనంతరం స్వచ్ఛభారత్ కింద పంచాయతీలకు దక్కిన మూడు చక్రాల సైకిల్ ద్వారా ఈ చెత్తను సేకరించి చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు చేర్చాలి. ఇక్కడ చెత్తను ఎరువుగా తయారు చేయడం వర్మీ కంపోస్ట్ ఎరువును ఉత్పత్తి చేసి దాన్ని అమ్మడం ద్వారా పంచాయతీలకు సంపద ఆర్జించి పెట్టడం అనేది లక్ష్యం. అయితే ఈ చెత్త సంపద తయారీ కేంద్రాలకు చెత్తను తరలించడకపోవడంతో వాటి కోసం నిర్మించిన కాంక్రీట్ తొట్టెలు, భవనాలు నిరుపయోగంగా మారుతూ వచ్చాయి. వీటి నిర్మించినంత ఉత్సాహం వినియోగించడంలో కొరబడింది. ఈ తయారీ కేంద్రాలను పంచాయతీలకు కాస్త దూరంగా నిర్మించడం వల్ల అంత దూరం చెత్తను తీసుకురావడానికి పంచాయతీ సిబ్బంది బద్దకించారు. సమీపంలో వారు గతం నుంచి వేస్తున్న ప్రాంతాల్లోనే చెత్త పడేసేవారు. దీంతో ఎరువులు తయారీ కేంద్రాలు నిర్మించినా ఉద్దేశ్యం మాత్రం నెరవేరలేదు. పంచాయతీల ఆదాయ వనరులు తక్కువ కావడమే గాక ఇళ్ల నుంచి చెత్త సేకరణ అనేది కలగా మారింది. చెత్త నుంచి సంపద తయారీ కోసం నిర్మించిన భవనాలు ఊరి బయట తాగుబోతులకు అడ్డగా మారాయి. ఆ సాంఘిక కార్యక్రమాలకు చీకటి చర్యలకు నిలయంగా నిలుస్తున్నాయి. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మించిన ఈ సంపద తయారీ కేంద్రాలు ప్రస్తుతం ఈ గ్రామశివారులలో చూసిన విసురమంటూ కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు స్పందించి వాడుకలో లేని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను వాడుకలోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేడు ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ఈనెల 21వ తేదీ సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమంను ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు ఉదయం 9 గంటల కల్లా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే నియోజకవర్గ, మండల స్థాయిలో జరిగే ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ, మండలస్థాయి అధికారులందరూ విధిగా హాజరుకావాలని కలెక్టర్ తెలిపారు.

ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కుప్పం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో సాయిమాతా సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతంగా ముగిసినట్టు ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు జగదీష్ బాబు తెలిపారు. బెంగళూరు నగరానికి చెందిన శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో సాయిమాత సేవా ట్రస్ట్ వారు ప్రతినెలా ఉచిత కంటి వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా ఆదివారం జరిగిన శిబిరాన్ని ఏపీఎస్ ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్.మునిరత్నం, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్‌ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ శిబిరంలో 350 మంది పాల్గొనగా వారిని పరీక్షించిన వైద్యులు అందులో 58 మందిని శస్త్రచికిత్సకు ఎంపిక చేసినట్టు తెలిపారు. వీరికి బెంగళూరు నగరంలోని శంకర కంటి వైద్యశాలలో ఉచితంగా శస్త్రచికిత్స నిర్వహించనున్నట్టు తెలిపారు. అలాగే ప్రతినిత్యం పేదల సేవలో ముందుంటున్నను సాయిమాతా సేవా ట్రస్ట్ అధ్యక్షులను అభినందించారు.

నేరాలు అదుపు చేయడానికి ప్రత్యేక చర్యలు

ఇంటర్వ్యూ

- పలమనేరు డీఎస్పీ దేగల ప్రభాకర్

ప్రజాశక్తి- వీ కోట: పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో నేరాలు నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ దేగల ప్రభాకర్ తెలిపారు. సబ్ డివిజన్ పరిధిలో బెట్టింగ్, మద్యం, గంజాయి అక్రమ రవాణా అరికట్టడంతో పాటు అంతర్రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో దొంగతనాలు నివారణకు సీసీ కెమెరాలు ఏర్పాటు, నిందితులను పట్టుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించడం,చురుకైన పోలీస్ సిబ్బంది ఉండటంతో నేరాలు అరికట్టి ప్రజల శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. ప్రజాశక్తి ప్రత్యేక ఇంటర్వ్యూలో డీఎస్పీ మాట్లాడుతూ..

ప్రజాశక్తి : అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో నేరాలు అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

డీఎస్పీ : మూడు రాష్ట్రాల కూడలి ప్రాంతమైన పలమనేరు సబ్ డివిజన్ పరిధిలో నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీ వారి ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కూడళ్ళలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వీటి పర్యవేక్షణ స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేయడం వల్ల దొంగతనాలు తగ్గడంతోపాటు రికవరీలు శాతం గణనీయంగా పెరిగింది. ఇటీవల వీకోట మండలంలో జరిగిన దారి దోపిడీ కేసును రెండు రోజుల్లో ఛేదించి, చోరీకి గురైన 3.5 కేజీల బంగారాన్ని రికవరీ చేసి నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించాం. అదేవిధంగా చోరీకి గురైన ద్విచక్ర వాహనాలు, పాడి ఆవులు, నగదు, బంగారు ఆభరణాలు తదితరాల రికవరీలు పెరిగాయి.

ప్రజాశక్తి : బెట్టింగ్ యాప్‌లు, డ్రగ్స్ వినియోగం, గంజాయి అక్రమ రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

డీఎస్పీ : యువత బెట్టింగ్, లోన్ యాప్‌లకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. వీటిని అరికట్టేందుకు చట్టపరంగా కేసులు కట్టడం, కౌన్సిలింగ్ నిర్వహించడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. తల్లిదండ్రులు కూడా ఇటువంటి చర్యలను తమ ఇళ్లలో యువతను గమనించి నిఘా ఉంచాలి. విద్యార్థులు సెల్‌ఫోన్ల వినియోగించడానికి దూరంగా ఉండేలా చూడాలి. అలాగే కళాశాలలలో విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలను తెలియజేసే విధంగా అవగాహన కల్పిస్తున్నాం. దీనితోపాటు రోడ్డు రహదారుల నియమ నిబంధనలు, హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని హెచ్చరిస్తున్నాం.

ప్రజాశక్తి: డివిజన్ పరిధిలో వివిధ రకాల అక్రమ రవాణాలను అరికట్టేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి?

డీఎస్పీ : అంతరాష్ట్ర సరిహద్దు మండలాల మీదుగా ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా అక్రమంగా తరలే ఇసుక, రేషన్ బియ్యం, మద్యం, పశువుల అక్రమ రవాణా తదితరాలను అరికట్టేందుకు నైట్ పెట్రోలింగ్ పెంచాం. వీటితోపాటు నాకా బందీ నిర్వహించడంతో వాహనాలు తనిఖీలు ముమ్మరం చేయడం జరుగుతోంది. నాటు తుపాకులు వినియోగాన్ని అరికట్టడంతో పాటు నల్లమందు వినియోగంపై కఠినచర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తున్నాం. సీసీ కెమెరాలు ఎంపిక చేసిన ప్రాంతాలలో అమర్చడం ద్వారా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేస్తూ గట్టి నిఘా పెట్టాం.

ప్రజాశక్తి : శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రజల హక్కుల పరిరక్షణకు, ఘర్షణల నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

డీఎస్పీ : పలమనేరు సబ్‌డివిజన్ పరిధిలో ప్రజలలో ఎటువంటి విభేదాలు లేవన్నారు. కొంతమంది ఉద్దేశపూర్వకంగా మతసామరస్యాన్ని భంగపరిచే చర్యలకు పాల్పడటం, రెచ్చగొట్టే విధంగా ప్రేరేపించే చర్యలపై గట్టి నిఘా పెట్టాం. సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలను ప్రచారం చేయకుండా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీవారి ఆదేశాల మేరకు మతపెద్దలు, పుర ప్రముఖులతో పీస్ కమిటీలు ఏర్పాటు చేయడం ద్వారా ఘర్షణలను నివారించాము. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టే వారిపై, మత ఘర్షణలను ప్రేరేపించే వ్యక్తులను గుర్తించామని వారి కదలికలపై పోలీస్ నిఘా ఉంటుంది. చట్టాలను అతిక్రమించే వారిపై కేసులు కట్టి కఠినంగా శిక్షించడం జరుగుతోంది. ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి విజ్ఞతతో ఆలోచించి పోలీసులకు అన్ని విధాల సహకరించాలని విజ్ఞప్తి.

ఘనంగా సిఎం చంద్రబాబు జన్మదిన వేడుకలు

పేదలకు ట్రై సైకిల్లు, తోపుడు బండ్లు, ఈ-ఆటోలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గురజాల

చిత్తూరులో..

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు చిత్తూరులో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు నగరంలో వివిధ ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని పేదలకు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ బాసటగా నిలిచారు. తన సొంత నిధులతో పేదల జీవన ప్రమాణాల పెంచేందుకు వీలుగా వారి వ్యాపార అభివృద్ధికి అండగా నిలిచారు. 50 మంది పేదలకు తోపుడు బండ్లు, 20 మందికి టిఫిన్ బండ్లు, 9 మందికి ఎలక్ట్రానిక్ ఆటోలు, ఆరుగురికి ట్రై సైకిళ్లు పంపిణీ చేశారు. మేయర్ ఎస్.అముద, చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్.రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్.మనోహర్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

రామకుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను టిడిపి నేతలు ఘనంగా జరుపుకున్నారు. బందార్లపల్లి క్రాస్ వద్ద నుంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం కేక్ కత్తిరించి పంచుకని, ప్రాథమిక ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేయడంతోపాటు అన్నదానం ఏర్పాటు చేశారు. రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణాచారి, మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, నరసింహులు, రామ్మూర్తి, చిన్నకృష్ణ, సీతాపతి, గంట్లప్ప గౌడు, కృష్ణా నాయక్, నందారెడ్డి, గుర్రప్ప పాల్గొన్నారు.

కుప్పం టౌన్ : కుప్పం నియోజకవర్గం పరిధిలో శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో, పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహ ఆవరణలో భారీ కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. అన్న క్యాంటీన్ ద్వారా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు పట్టణ టిడిపి కార్యాలయం నందు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, టిడిపి నాయకులు, కార్యకర్తలు, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.

పలమనేరు: పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలమనేరు ఏరియా ఆసుపత్రిలోని రోగులకు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు ఆధ్వర్యంలో పండ్లు, రొట్టెలు, పాలు పంపిణీ చేశారు. టవర్ క్లాక్ వద్దనున్న అన్న క్యాంటీన్ ఎదుట భారీ కేకును కట్ చేసి పంచి పెట్టి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఆర్‌వి.బాలాజీ, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, గిరిబాబు, కిరణ్ కుమార్, ప్రమీల, స్వాతి పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ప్రధాన కార్యదర్శి జనార్దన్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్ పాల్గొని కేక్ కట్ చేసి కార్యకర్తలు పంచిపెట్టారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎన్.పి.జయచంద్ర నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి జనార్ధన్ గౌడ్, క్లస్టర్ ఇంఛార్జ్ ఎన్‌పి.ధరణీ నాయుడు, కోక ప్రకాష్ పాల్గొన్నారు.

ఎస్ఆర్ పురంలో..

ఎస్ఆర్ పురం: మండలంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, 49. కొత్తపల్లి మిట్టలో సిఎం జన్మదిన వేడుకలు తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, సూరిరెడ్డి యోగీశ్వర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, గంధమనేని రాజశేఖర్ నాయుడు, భాస్కర్ నాయుడు, చంద్రబాబు రెడ్డి, ఇందిరమ్మ, నిరంజన్ రెడ్డి, వేమన నాయుడు, కేఎం.రవిమోహన్ నాయుడు, గురునాథం, జీవన్ కుమార్ పాల్గొన్నారు.


కాణిపాకంలో..

కార్వేటినగరం: కార్వేటినగరం మేజర్ పంచాయతీ గాండ్లమిట్ట కూడలి వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం రాష్ట్ర నాయకులు జనార్ధన్ రాజు, నాగేశ్వరరాజు పేదలకు అన్నదానం చేశారు. కార్యదర్శి రాజేంద్ర రెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నాగేశ్వరరాజు, జిల్లా తెలుగు యువత కార్యదర్శి బిగల రమేష్, బిసి సంఘం అధ్యక్షులు రవియాదవ్, రవికుమార్, జగన్నాథం, మురళి, రవిరాజు, సోమశేఖర్ యాదవ్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

తవణంపల్లె: మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ పాల్గొని 75 కేజీల భారీ కేక్ కట్ చేసి సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మధు కుమార్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జ్ సునీల్ చౌదరి, కొండ్రాజుకాలువ సర్పంచ్ పరంధామ నాయుడు పాల్గొన్నారు.

వెదురుకుప్పంలో..

గంగాధర నెల్లూరు: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను మండలంలోని పలువురు టిడిపి నేతలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమ నాయుడు, మండల అధ్యక్షుడు స్వామిదాస్, పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, ధనుంజయ నాయుడు, దీపక్ చౌదరి, ఎట్టేరి కోదండరెడ్డి, చిట్టిరెడ్డి, జ్యోతి యాదవ్, శివప్రసాద్, గోపి, సోమశేఖర్, పాల్గొన్నారు.

వెదురుకుప్పం: మండలం చవటగుంట గ్రామం కూడలిలో ఎమ్మెల్యే డాక్టర్ బిఎం.థామస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలు సందర్భంగా సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అన్నదానం చేశారు. అలాగే భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు, ప్రజలకు పంచిపెట్టారు.

ఐరాల: మండలంలోని కాణిపాకం గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు గారి 75వ జన్మదిన వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని 75 కేజీల భారీ కేక్‌ను కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని పేదలకు అన్నం వడ్డించారు. మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, కాణిపాకం దేవస్థానం మాజీ ఛైర్మన్ మణినాయుడు, ఐరాల జెడ్పిటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, లతాబాబు నాయుడు, మధుసూదనరావు పాల్గొన్నారు. అలాగే మండలంలోని సంతగేటులో మండల అధ్యక్షులు గిరిధర్ బాబు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

రొంపిచెర్లలో..

రొంపిచర్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను మండలంలోని గానుగచింత గ్రామంలో పుంగనూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబురెడ్డి) పాల్గొన్నారు. ఈసందర్భంగా భారీ కేక్ కటింగ్ చేసి, మెగా వైద్యశిబిరం, రక్తదాన శిబిరం నిర్వహించారు. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ ఉయ్యాల రమణ, కృష్ణమ నాయుడు, అమర్నాథ్ రెడ్డి, ముద్దుకృష్ణ, రవి నాయుడు, వెంకటరమణారెడ్డి, ఓబులేశ్వర్ రెడ్డి, మదనమోహన్ రెడ్డి, రొంపిచర్ల సర్పంచ్ ఇబ్రహీం ఖాన్ పాల్గొన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు పట్టణంలోని నాలుగు రోడ్ల కూడాలో చంద్రబాబు నాయుడు 75వ జన్మదిన వేడుకలను తెలుగుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు.

పుంగనూరులో..

పుంగనూరు: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్లో ఆదివారం కేక్ కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. ఎన్టీఆర్ సర్కిల్లో అన్నదానం చేశారు. పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు సివి.రెడ్డి, శ్రీకాంత్, రామకృష్ణమరాజు, పోలీస్ గిరి, రూరల్ అధ్యక్షులు మాధవరెడ్డి, ప్రముఖ న్యాయవాది వెంకటముని, మాజీ ఎంపీపీ రత్నమ్మ, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. సదుం బస్టాండ్ కూడలిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో చంద్రబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెడ్డి ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బోడుకూరి నారాయణ, అమర్నాథ్ గౌడ్, వెంకటరత్నం, మారుతి రెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, వెంకటరమణ, చంద్రయ్య, ఆనంద్, సత్యనారాయణ రెడ్డి, కేశవరెడ్డి పాల్గొన్నారు.

కాదేదీ కబ్జాకు అనర్హం!

- రహదారుల భూములు కబ్జా
- హద్దులు దాటి కంచె.. పంటల సాగు
- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు

ప్రజాశక్తి -గంగవరం: కాదేదీ కబ్జాకు అనర్హం అంటూ పంటలు సాగుచేస్తున్న కొందరు రోడ్డు పక్కనే ఉన్న రహదారుల భూముల్లో కంచె వేసి హద్దులు దాటి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో వాహనచోదకులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత శాఖాధికారులు దీనిపై దృష్టి సారించి కబ్జాను అడ్డుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

కాదేదీ కబ్జాకు అనర్హం!

మండల పరిధిలోని పుంగనూరు బైరెడ్డిపల్లి రహదారి పలమనేరు, అప్పినపల్లి రహదారి, పలమనేరు, శంకరయ్యపేట రహదారికి ఇరువైపులా హద్దులు దాటి కంచెలు వేసి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ మార్గాల మీదుగా భారీ వాహనాలు పూర్తిగా రాకపోకలు సాగించలేకపోతున్నాయి.

రహదారుల భూములూ కబ్జా

రహదారులకు ఇరు వైపులా సుమారు ఐదు మీటర్లు రహదాలకు సంబంధించిన భూములు ఉంటాయి. వాటికి హద్దుల కోసం శాఖ వారు రాళ్లు కూడా నాటారు. అయితే ఈ రహదారులకు ఉన్న రైతులు, రియల్ ఎస్టేట్ వారు హద్దులు దాటి పంటలు వేసుకుంటూ రోడ్డుకు ఇరువైపులా కనీసం ఒక అడుగు కూడా వదలకుండా పంట సాగు చేసుకుంటుండడంతో కొంత కాలానికి రహదారిని వదిలిపెట్టారు. గతంలో రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు పాదచార్లకు ద్విచక్ర వాహనదారులకు నీడనిస్తాయనే ఉద్దేశంతో నాటిన చెట్లను తొలగించి రోడ్డు పైకి దూసుకు వస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి రహదారికి సంబంధించిన భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

తిరుమల పాల డెయిరీ వద్ద రోడ్డు కిరువైపులా ఉన్న భారీ వాహనాలు

అడ్డంకిగా ఫ్యాక్టరీల వాహనాల పార్కింగ్

దీనికి తోడు పుంగనూరు- బైరెడ్డిపల్లి నాలుగు రోడ్ల కూడలి సమీపంలోని తిరుమల డెయిరీ వద్ద డెయిరీ వాహనాలు రోడ్డుకి ఇరువైపులా పార్కింగ్ చేయడంతో ఎదురుగా వస్తున్న వాహనం క్రాస్ చేయడానికి కూడా వీలు లేక పోతోంది. ఈ రహదారిలో ఫ్యాక్టరీలతో పాటు గార్మెంట్స్ ఫ్యాక్టరీలు కూడా ఉన్నాయని రోజంతా వాహనాల రద్దీ గా ఉంటుందని ఈ నేపథ్యంలో డెయిరీకి సంబంధించిన వాహనాలు ఇరువైపులా పార్కింగ్ చేయడంతో వాహన దారులకు అంతరాయం కలుగుతోందని పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుకు ఆనుకుని రైతులు నిర్మించిన ప్రహరీగోడ, అరటి తోట

క్రైం న్యూస్

నాటు బాంబు పేలి తీవ్రంగా గాయపడన యువతి

నాటు బాంబు పేలి యువతికి గాయాలు

ప్రజాశక్తి - గంగాధర నెల్లూరు:

వ్యవసాయ పొలం దగ్గర నాటు బాంబు పేలి యువతికి గాయాలైన సంఘటన శనివారం ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికులు, గాయపడిన యువతి కుటుంబ సభ్యులు తెలిపారు. గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం పంచాయతీ ఆవల కొండ గ్రామంలోని యాకుత్ అల్లి కుమార్తె కమ్రతాజ్ వారి వ్యవసాయ పొలంలో శనివారం టెంకాయ చెట్లను టెంకాయలు కోసేవారు రావడంతో చెట్టుపై నుంచి కిందకు వేసే టెంకాయలను సమీపంలో కుప్పగా వేయసాగారు. చెట్లపై నుంచి టెంకాయలు కింద పడే చోట నూలు ఉంట ఒకటి ఆ యువతీకి కనబడింది .ఆ నూలు ఉంట తీసుకుని పక్కన పడేసింది. టెంకాయలను తెచ్చి మళ్లీకుప్పలో వేయడానికి చూస్తుండగా, అది ఉన్నట్లుండి హఠాత్తుగా పేలింది. ఈ ప్రమాదంలో ఆ యువతికి కాలు, చేతిపై గాయాలయ్యాయి. కళ్లు ఎర్రగా మారి పోయింది. గాయ పడిన యువతీని స్థానిక ప్రైవేట్ డాక్టర్లుకు వద్దకు తీసుకెళ్లి వైద్య సేవలు అందించారు. గుర్తు తెలియని వ్యక్తులు కొందరు రైతులు పొలాలు వద్ద అడవి పందులు కోసం నాటుబాంబులు వాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవి పందుల కోసం నాటుబాంబులు వినియోగించే గుర్తు తెలియని వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, రైతులు పలువురు కోరుతున్నారు.

టిడిపి సభ్యత్వ గుర్తింపు కార్డులు అందిస్తున్న నాయకులు

టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - రామకుప్పం: టిడిపి సభ్యత్వ కార్డులను ఆ పార్టీ నేతలు పంపిణీ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో సభ్యత్వం నమోదు చేసుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డులు అందించారు. ప్రతి కార్యకర్తకు టిడిపిలో మంచి గుర్తింపు ఉంటుందని, ప్రమాదాల ద్వారా బీమా నగదు వర్తిస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి కార్యకర్తకు అండగా ఉండి, ప్రతి కార్యక్రమాన్ని తెలియపరచి ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత అప్పగించారన్నారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పీవీ. సుబ్రహ్మణ్యం(సుబ్రీ) ,బాలరాజు, నరసింహులు, మండల మహిళా అధ్యక్షురాలు పద్మమ్మ పాల్గొన్నారు.

23న ఓటర్ల జాబితాపై సమావేశం

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: ఈనెల 23వ తేదీ బుధవారం మధ్యాహ్నం రెండు గంటలకు నియోజకవర్గం డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీ నేతలు , అధ్యక్షులతో సమావేశం నిర్వహించనున్నట్లు గంగాధర నెల్లూరు తహశీల్దారు మోహన్‌రాజా పేర్కొన్నారు. ఈ సమావేశానికి తప్పనిసరిగా వివిధ రాజకీయ పార్టీ నేతలు, తహశీల్దారులు, ఎన్నికల నిర్వహణ కంప్యూటర్ ఆపరేటర్లు హాజరు కావాలని ఆయన కోరారు.

భూ రీసర్వేపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

భూ రీ సర్వే పరిశీలన

ప్రజాశక్తి -రొంపిచర్ల: రొంపిచర్ల మండలం పెద్ద గొట్టిగల్లు గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీసర్వేలో భాగంలో తహశీల్దారు పి కిరణ్ కుమార్ ఆదివారం పరిశీలించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించి ప్రజలకు రీ సర్వే గురించి అవగాహన కల్పించారు. రైతులందరూ ఈ సర్వేలో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని తహశీల్దారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ డిటి లోకేష్, వీఆర్వో సురేంద్ర, వీఆర్ఏలు లక్ష్మణ, ఇర్ఫాన్ అలీ గ్రామస్తులు పాల్గొన్నారు.

రోగులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - రామకుప్పం:

జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో ఆదివారం కుప్పం పీఈఎస్ వైద్యశాల నిర్వహించిన ఉచిత కంటి వైద్య సిబిరానికి మంచి స్పందన లభించింది. రామకుప్పం సమీపంలోని శ్రీ వల్లి దేవసేనా సమేత సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం వద్ద నిర్వహించిన ఈ వైద్య శిబిరానికి మండలంలోని వివిధ గ్రామాల నుండి 51 మంది కంటి రోగులు హాజరయ్యారు . వీరందరికీ వైద్యులు పరీక్షలు నిర్వహించి పది మంది రోగులకు శస్త్ర చికిత్సలు అవసరమవుతాయని నిర్ధారించారు. కాగా వైద్య శిబిరానికి విచ్చేసిన రోగులందరికీ దేవాలయం వారు అన్న దానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పీవీ సీతాపతి, పి ఈఎస్ వైద్యులు హర్షిత, స్నేహ, ఉషారెడ్డి, వైష్ణవి ఉన్నారు.

ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి

ఈస్టర్ వేడుకల్లో మాజీ డిప్యూటీ సీఎం

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం:

మండలంలోని కొత్తపల్లి గ్రామ పంచాయతీ 49 కొత్తపల్లి మిట్ట సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవ్ అన్బుదాస్ మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామికి ఘన స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈస్టర్ పండగ వేడుకల సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన వైసిపి యువ నాయకుడు శ్యామ్ ఆధ్వర్యంలో సీఎస్ఐ చర్చి నుండి కొత్తపల్లి గ్రామానికి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. క్రైస్తవ కుటుంబ సభ్యులతో కాసేపు కబుర్ల చెప్పుకుంటూ సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మణి, గురవారెడ్డి కుప్పయ్య , జనార్ధన్ స్టైలా రెడ్డి , యేసు రత్నం, యుగంధర్ శేషాద్రి ధరణి కుట్టి నీలమ్మ ధరణి ఆబురు కిరణ్ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి విరాళం అందిస్తున్న జెడ్‌పిటిసి సుచిత్ర కన్నయ్యనాయుడు

ఒక్క రోజు నిత్యాన్నదానానికి శ్రీకారం

కాణిపాకంలో సిఎం పేరుపై విరాళం

ప్రజాశక్తి-ఐరాల: పూతలపట్టు నియోజకవర్గం, ఐరాల మండలం, కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో తిరుమల తరహాలో ఒక్క రోజు నిత్యాన్నదాన పథకాన్ని ఎమ్మెల్యే మురళిమోహన్ ఆదివారం ప్రారంభించారు. ముందు వరసిద్ధి వినాయక స్వామిని ఎమ్మెల్యే దర్శించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ పుట్టిన రోజు సందర్భంగా కాణిపాకం ఆలయంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, మాజీ సర్పంచ్ మధుసూదనరావులు ముఖ్యమంత్రి పేరుపై ప్రత్యేక అర్చన, ప్రత్యేక అభిషేకాలు, శ్రీ లక్ష్మీ గణపతి హోమాలు నిర్వహించారు. అనంతరం చంద్రబాబు పేరుపై వేద పండితులు ఆశీర్వాదం చేశారు. నేటి నుండి కాణిపాకం ఆలయంలో ఒక్క రోజు నిత్యాన్నదాన పథకానికి విరాళాల సేకరణను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఒక్కరోజు నిత్యాన్నదాన పథకానికి రూ.1,01,123 తొలి విరాళం ఐరాల జెడ్పీటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు దంపతులు మురళీమోహన్‌కి, ఈవో పెంచల కిషోర్‌కి అందించారు. వారిని ఆయన అభినందించారు. అనంతరం వేద విద్యను అభ్యసించి ఉపాధి పొందని వేదపండితులకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతిని అందించారు. అనంతరం కాణిపాకం అన్నదాన సత్రంలో భక్తులకు ఎమ్మెల్యే స్వయంగా భోజనం వడ్డించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఆలయంలో తిరుమల తరహాలో ఒక్క రోజు నిత్యాన్నదాన పథకం ప్రారంభించడం ఆనందంగా వుందన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం ఈవో పెంచల కిషోర్, ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, జెడ్పిటీసీ సుచిత్ర కన్నయ్య నాయుడు, మాజీ ఆలయ ఛైర్మన్ మణినాయుడు, మాజీ కాణిపాకం సర్పంచ్ మధుసూదనరావు, చిత్తూరు పార్లమెంటు రైతు సంఘం ఉపాధ్యక్షులు గంగారపు హరి బాబు నాయుడు, మాజీ జెడ్పీటీసీ లతాబాబు నాయుడు, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా దుర్యోధన వధ

ప్రజాశక్తి -వెదురు కుప్పం:

మండలంలోని దేవళంపేటలో నిర్వహించిన వార్షిక మహా భారత ఉత్సవాలలో భాగంగా ఆదివారం దుర్యోధన వధ కార్యక్రమం వైభవంగా నిర్వహిం చారు. ఈ కార్య క్రమంలో ఆలయ ధర్మకర్తలు పంగులూరి ధనంజయ నాయుడు, కొళ్ల నరసింహులు నాయుడు, బొమ్మయ్యపల్లి సర్పంచ్ చొక్కా గోవిందయ్య, వెంకట్రామానాయుడు, తిప్పినాయుడు పల్లి సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, వి నాగరాజు, తోటానంపల్లి సూరి రెడ్డి, దేవళంపేట మహాభారతానికి సంబంధించిన అన్ని గ్రామాల ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని దుర్యోధన వద ఘట్టాన్ని విజయవంతం చేశారు.

దుర్యోధన వధ ఘట్టాన్ని తిలకిస్తున్న వ్యక్తులు



ఎమ్మెల్యేకు స్వాగతం పలుతుకున్న గంగమ్మ జాతర కమిటీ సభ్యులు

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి:

మండలంలో ఆదివారం నిర్వహించిన అమ్మవారి పూజలలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని తీర్థం గ్రామంలో మూడేళ్లకోసారి అత్యంత వైభవంగా నిర్వహించే ధనకోటి గంగమ్మ జాతర ఆదివారం వైభవంగా నిర్వహించారు. జాతరకు హాజరైన ఎమ్మెల్యేకు గ్రామస్తులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. పెద్ద చల్లారిగుంట పంచాయతీ పరిధిలోని శ్రీ కామిదొడ్డి గంగమ్మ జాతర సైతం కన్నుల పండుగగా సాగింది. మండల టీడీపీ నేతలతో కలసి ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకున్న ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండేలా అమ్మవారి చల్లని చూపు మనపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ పూజా కార్యక్రమాలలో ఆ పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి లతో పాటు గంగవరం మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, సోమశేఖర్ గౌడ్, ప్రతాప్ రెడ్డి, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, శివ పాల్గొన్నారు .

ఉద్యోగాల్లో క్రీడల కోటా పెంపుపై హర్షం

ప్రజాశక్తి - యాదమరి:

మోగా డిఎస్‌సి లో 16,347 టీచర్స్ పోస్టు ప్రకటించడం ఇదే రోజున ఉద్యోగాలలో క్రీడల కోటాను 2శాతం నుంచి 3 శాతం పెంచడం రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు భరోసా ఇవ్వడంపై యాదమరి పిఆర్‌టియు శాఖ తరపున హర్షం వ్యక్తం చేస్తున్నట్లు రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ కె.కనకాచారి, జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు జె హిమబిందు తెలిపారు. మంచి విజన్ గల చంద్రబాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు పిఆర్‌టియు శాఖ పక్షాన తెలుపుతున్నట్లు వారు తెలిపారు. విద్యా వ్యవస్థలో వినూత్న మార్పులు తీసుకురావడం, బడుగు బలహీన వర్గ ,పేద విద్యార్థులకోసం ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో ఐదు గురు ఉపాధ్యాయులను నియమిస్తారనే విషయం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంగం మండల నాయకులు శివప్రసాద్, మోహన్ కుమార్, ఆనందపిళ్లై, సురేష్ రెడ్డి, హరికృష్ణ, కాంచన, స్వర్ణలత, లతరమణి, సుశీల విశ్వనాధ్, వెంకటరమణ, భాస్కర రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: ఇటీవల ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 51 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వందన త్రిపాటి తెలిపారు. ద్వితీయ సంవత్సరం వెయ్యికి 911, వెయ్యికి 838, వెయ్యికి 829 మార్కులు మార్కులు సాధించారన్నారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 35 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ ఫలితాలకు కృషి చేసిన కళాశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సంవత్సరంలో చేరే విద్యార్థిని విద్యార్థులు కళాశాల సమయంలో దరఖాస్తు చేసుకోవాలని మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించామని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు

ఉసిరి.. ఔషధ సిరి..

- సర్వరోగాలకి నివారిణి
- షుగర్, బీపీ కంట్రోల్
- సౌందర్యలహరి..

రోగనిరోధక శక్తి పెరుగుదల కోసం సి విటమిన్ ఎక్కువగా ఉండే పండ్లూ, కూరగాయలూ తీసుకోవాలని డాక్టర్లు సలహాలు ఇస్తుంటారు. కరోనా పుణ్యమా అని ఈ విషయం మాటలు సరిగ్గా రాని పసివాళ్ల నుంచి చదువురాని వృద్ధుల వరకూ అందరికీ నోటిమాటగా మారిపోయింది. అయితే సి విటమిన్ ఎక్కువగా ఉండే పండు ఏదీ అంటే మాత్రం నారింజ అనో, నిమ్మ అనో చెబుతారు. కానీ అందులో తొలి స్థానం ఉసిరి అని ఎంత మందికి తెలుసు..!

ప్రజాశక్తి- విజయపురం

ప్రకృతిలో ఆరోగ్యఫలాలను అందించే చెట్లు ఎన్నో ఉన్నాయి. వాటిలో ఉసిరి కాయల చెట్లు ప్రసిద్ధం.. ఉసిరి కాయలు వేసవి కాలం వరకూ కాస్తూనే ఉంటాయి. వృద్ధాప్యాన్ని దరిచేరనివ్వని ఔషధ మొక్కల్లో ఉసిరి ఎంతో ఉత్తమం. ఆయుర్వేద వైద్యానికి ఉసిరే కీలకం. అందుకే ప్రతి వ్యక్తీ తన జీవిత కాలంలో ఐదు ఉసిరి మొక్కలయినా నాటాలని పెద్దవాళ్లు చెబుతారు. ఉసిరిని సంస్కృతంలో ఆమ్లా లేదా ధాత్రీఫలం అని పిలుస్తారు.

ఉసిరి పోషకాల సిరి..

అరటిపండు, ఆపిల్ పండు మాదిరిగా ఉసిరికాయను కొరికి తినడం కష్టమే.. ఎందుకంటే పులుపు ఎక్కువుగా ఉంటుంది. కానీ ఆ పులుపే ఈ పండుకున్న బలం. కమలాలతో పోలిస్తే ఉసిరిలో విటమిన్-సి 20 రెట్లు ఎక్కువ. ఆపిల్‌లో కన్నా మూడురెట్లు ప్రొటీన్లు ఎక్కువ. ఇతర పండ్లలో కన్నా యాంటీ ఆక్సిడెంట్లూ మరింత ఎక్కువే. మొత్తంగా సర్వ రోగాలకు ప్రకృతి ప్రసాదించిన వరమే ఉసిరి. అందుకే దీన్ని 'సర్వదోషహర' అనీ పిలుస్తారు.

సర్వరోగ నివారిణి

ఉసిరి త్రిదోషహరిణి అంటోంది ఆయుర్వేదం. అన్ని అవయవాలూ సమన్వయంతో పనిచేసేలా చేస్తుంది. పరగడుపున కాస్త ఉసిరి పొడిని నీళ్లలో కలుపుకుని తాగితే దీర్ఘకాలిక దగ్గు, అలర్జీ, ఆస్తమా, టీబీ... వంటివన్నీ తగ్గుతాయి. ముఖ్యంగా జలుబుతో బాధపడేవాళ్లు రెండు టీ స్పూన్ల ఉసిరి పొడి, తేనె కలిపి పేస్టులా చేసుకుని రోజుకి రెండు మూడుసార్లుగా తింటే చాలా వరకూ తగ్గు తుందట. ఎండు ఉసిరి జీర్ణసంబంధమైన అన్ని సమస్యలనూ నివారి స్తుందని.. భోజనం తరవాత తింటే మరీ మంచిదనీ అంటారు. ఇది జీవక్రియను పెంచడంతో పాటు ఇందులోని పీచు ఆకలినీ తగ్గిస్తుంది. దాంతో ఊబకాయాన్నీ అడ్డు కోవచ్చు. అంతేకాదు కాలేయ వ్యాధులకు ఉసిరి దివ్య ఔషధం. శరీరంలోని విషతుల్యాలనూ తొలగిస్తుంది. డయేరియా డీసెంట్రీ లనీ ఉసిరి తగ్గిస్తుంది. మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. తద్వారా జ్ఞాపకశక్తి, తెలివి తేటలు పెరుగుతాయి. ఊపిరితిత్తుల వ్యాధులకు ఉసిరిని మించిన మందు మరొకటి లేదట. రోజూ ఓ ఉసిరికాయని తింటే కఫ సమస్యలన్నీ తొలగిపోతాయి. ఉసిరికాయలను ముద్దగా చేసి తలకు పట్టిస్తే కళ్ల మంటలు తగ్గుతాయి. ముఖ్యంగా ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్రీరాడికల్స్ కారణంగా కణాలు దెబ్బతినకుండా చేయడంతో చర్మం త్వరగా ముడతలు పడకుండా ఉంటుంది. ఇది రక్తప్రసారాన్ని మెరుగుపరుస్తుందని గ్యాస్ట్రిక్ సమస్యలు, కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇందులో ఉండే క్రోమియం.. ఇన్సులిన్ స్రావాన్ని పెంచడం ద్వారా చక్కెర నిల్వలను తగ్గించి గుండె, మధుమేహం వంటివి రాకుండా అడ్డుకుంటుందని తేలిందట. కొన్ని రకాల కేన్సర్లను సైతం తగ్గించగల గుణాలు ఉసిరికి వుంది. ఎలా చూసినా ఉసిరిలో రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలు అనేకం. అందుకే మన దేశంలో పండే ఈ ఉసిరిని పొడి, క్యాండీలు, రసం, ట్యాబ్లెట్ల రూపంలో నిల్వ చేసి ప్రపంచ వ్యాప్తంగా విక్రయి స్తున్నారు.

సౌందర్యలహరి..

కేశసంరక్షణకు ఉసిరి ఎంతో మేలు. రోజూ తాజా ఉసిరిని తినడం లేదా దాని గుజ్జుని కుదుళ్లకు పట్టించడం వల్ల శిరోజాలు బాగా పెరగడంతో పాటు నల్లగా ఉంటుంది. చుండ్రును తగ్గిస్తాయి. ఇందులోని సి విటమిన్ ఎండ నుంచి, చర్మరోగాల నుంచి కాపాడటమే కాదు, శరీరానికి మంచి మెరుపును ఇస్తుంది. రోజూ ఓ ఉసిరికాయను తింటే కాల్షియం పోషణ పెరుగుతుంది. ఎముకలు, దంతాలు, గోళ్లు, వెంట్రుకలు ఆరోగ్యంగా ఉంటాయి. అందుకే మరి, తాజాగా, ఎండు పండుగా, ట్యాబ్లెట్‌గా లేదా పొడి రూపంలో ఎలా తీసుకున్నా ఉసిరి అందాన్ని, ఆరోగ్యాన్ని సంరక్షించే అద్భుత ఔషధ సిరి.

తారు రోడ్డు ధ్వంసం

- రాకపోకలకు అవస్థలు - స్పందించని అధికారులు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు : మండలంలోని మహదేవమంగళం చెరువు కట్ట తారు రోడ్డు ధ్వంసమై కంకర రాళ్ల తేలిపోయాయి . దీంతో ఈ రోడ్డుపై ప్రయాణాలు సాగిస్తున్న వాహన దారులు అవస్థలు వర్ణనాతీతంగా మారాయి. మండలంలో చిన్న వేపంజేరి , మహదేవమంగళం, తిరువిది కుప్పం, కడపగుంట, పంచాయతీలకు చెందిన ప్రజలు రాకపోకలు సాగించాలంటే ప్రధానంగా మహదేవమంగళం చెరువు కట్టపై వెళ్లాల్సిందే.. ఈ చెరువు కట్టపై ఉన్న తారు రోడ్డు ధ్వంసమై గుంతలు ఏర్పడి కంకర్లు తేలి పోయాయి. చిత్తూరు -తిరువిదికుప్పం ఆర్టీసీ బస్సు సైతం ఈ రహదారిలోనే రాకపోకలు సాగిస్తూ ఉండేది. ప్రస్తుతం ఆ బస్సు సైతం నిలిచిపోయింది. వర్షాకాలం వస్తే స్కూలు పిల్లలు కాలేజీ పిల్లలు రాకపోకలు సాగించాలంటే అవస్థలు పడాల్సిందే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తారు రోడ్డు వేయించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మహదేవ మంగళం కట్టపై కంకర తేలిన తారు రోడ్డు

IN THE COURT OF THE RENT CONTROLLER-CUM-PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), CHITTOOR.
R.C.C. No. 1 of 2024

Between:
V.Latha ...Petitioner
And:
T.Sathyanarayana ...Respondent

NOTICE TO RESPONDENT

To,
T.Sathyanarayana,
S/o T.Krishnamoorthy, residing at D.No.28-846/1,Kannaiah Naidu Colony, Chittoor (A.P).

Whereas in the above named **R.C.C. No. 1 of 2024** on the file of the Rent Controller-Cum- Prl.Civil Judge (Junior Division) Chittoor filed against you, Please take notice that the above said case is posted for your appearance, you may appear either in person or through Advocate before the Hon'ble Court on **28-04-2025 at about 10-30 A.M.,** failing which the above matter will be decided in you absence.
(By order of this Hon'ble Court)

S.K.ABDUL RAHIMAN, B.A.,B.L.,
Advocate,Chittoor (A.P).
Cell:9441393597